ఘనంగా బతుకమ్మ వేడుకలు

రంగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో
బతుకమ్మ అడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఖిల్లా ఘణపురం కేజీబీవీ పాఠశాలలో
బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీరంగాపురం మండలం తాటిపాములలో
బతుకమ్మ అడుతున్న విద్యార్థినులు

జిల్లా కేంద్రంలో అనూస్ పాఠశాలలో
బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

• ఆడిపాడిన చిన్నారులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 12 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ ఇంటి వద్ద నుంచే తీరొక్క పూలు గులాబీ, మందారం, గునుగు, చామంతి, తంగేడు, బంతి తదితర పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను తయారు చేశారు. రంగురంగుల దుస్తులతో చిన్నారులు పాఠశాలలకు వచ్చి బతుకమ్మల చుట్టు ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను, వైభవాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, తెలుగు ఉపాధ్యాయురాలు చెన్నపద్మ, అనూస్ పాఠశాల యాజమాన్య సభ్యురాలు అరుణ, ప్రిన్సిపాల్ బాబిన్ ఉన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 12 : పాఠశాల విద్యార్థులకు దసరా పండుగ సెలవులు ప్రకటించడంతో గురువారం ఉమ్మడి మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో బతుకమ్మను తయారు చేసి తీరొక్క పూలతో అలంకరించి ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, ఉపాధ్యాయులు పరమేశ్వర్ ఆచారి పాల్గొన్నారు.

కేజీబీవీలో ..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 12 : మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి వివిధ రకాల పూలతో బతుకమ్మ, గౌరమ్మను తయారు చేసి బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని సెలవులు ప్రకటించడంతో గురువారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలను నిర్వహించుకొ ని తమ ఇండ్లకు తల్లిదండ్రులు, బంధువులతో కలిసి వెళ్లారు. మండలంలోని ప్రభు త్వ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ వో ప్రశాంతి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, అక్టోబర్ 12: మండలంలో రంగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాములు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా విద్యార్థులతో వెళ్లి స్థానిక చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేసినట్ల ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుచారి, భాస్కర్, గోవర్ధన్‌రెడ్డి, రాంప్రసాద్, నరేందర్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, ఎంఎన్ విజయకుమార్,నాగన్న, మల్లికార్జున్, వరలక్ష్మి, ఇందిరా, పర్వీన్ సుల్తానా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో
బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు

గోపాల్ పేటలో బతుకమ్మలను పూలతో అలంకరించి ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గోపాల్ పేటలో బతుకమ్మ పాటలకు కోలాటం ఆడుతున్న విద్యార్థులు

శ్రీరంగాపూర్ మండలంలో..

శ్రీరంగాపురం, అక్టోబర్ 12 : తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు అద్దం పట్టేలా తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి రంగు రంగుల వస్త్రాలతో ముస్తాబై పాఠశాలల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గడ్డపై మహిళలు పువ్వులనే దైవంగా భావించి కొలిచే పండగ బతుకమ్మ పండగ అని ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, రేణుక, మాధవిలత, రాజు, రవి పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

వనపర్తి టౌన్, అక్టోబర్ 12: ఈనెల 15నుంచి జరుగనున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయంలో ఉత్సవ కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేశ్ మాట్లాడుతూ ఈనెల 15నుంచి 23వరకు ప్రతి రోజూ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకోనున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రమేష్‌శర్మ, మేనేజర్ మల్లికార్జున్, ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

వైద్యవృత్తి పవిత్రమైనది

• మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సునందిని

వనపర్తి, అక్టోబర్ 12 : వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, అనారోగ్యం, ప్రమాద బాధితులకు ప్రాణాదాతలుగా నిలిచే వైద్యులను బాధితులు దైవ స్వరూపులుగా భావిస్తారని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాకళాశాల 2023-24 విద్యాసంవత్సర వైద్య విద్యార్థులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వైద్యవిద్య అభ్యసించడం విద్యార్థులకు ఓ వరంలాంటిందన్నారు. ఐదేండ్లలో కళాశాల వైద్యను అభ్యసించడంతో సమాజంలోని వ్యక్తులతో వ్యవ హరించి ఎలా వైద్యం అందించాల్సిన అంశాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాల న్నారు. అలాగే ఈ ఐదేండ్లలో విద్యార్థుల ప్రవర్తన, నియమ ని బంధనలను పాటించా ల్సి ఉంటుందన్నారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సునందిని

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794